వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
సోమవారం 25 మే 2026



## అకాడమిక్ క్యాలెండర్‌పై స్పష్టత ఇవ్వాలి

ఎడ్యుకేషన్ మే 24 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు జూన్ 5 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో అకాడమిక్ క్యాలెండర్‌పై ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టత ఇవ్వాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న డిమాండ్ చేశారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 1 నుంచి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ప్రస్తుతం ఇంటర్ పరీక్షా కేంద్రాలుగా కొనసాగుతున్నాయని తెలిపారు. కడప నగరం, బద్వేల్, మైదుకూరు, పులివెందుల, జమ్మలమడుగు ప్రాంతాల్లోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇప్పటికే తరగతులు ప్రారంభించారని, దీనిపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వ, చిన్న ప్రైవేట్ కళాశాలలు తరగతులు ప్రారంభించలేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల్లో అయోమయం నెలకొందన్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల మధ్య విద్యా అసమానతలకు దారితీసే అవకాశం ఉందని అంకన్న ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రభుత్వ, చిన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల అడ్మిషన్లపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. కావున ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తైన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఒకే తేదీ నుంచి తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని అకాడమిక్ క్యాలెండర్‌పై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని ఇంటర్ బోర్డు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు మహేశ్, ఆరిఫ్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ వల్ల దగ్గ మైన మామిడి తోట..

బ్రహ్మంగారి మఠం మే 24 ప్రభాతవార్త



మండలంలోని జౌకుపల్లె గ్రామంలో దళితవాడకు చెందిన జాల జార్జి గత 12 సంవత్సరాల నుండి మామిడి తోట మీద తన జీవనాన్ని సాగిస్తున్నాడు. మే 24వ తేదీన సుమారు 3 గంటల సమయంలో కరెంట్ షాట్ వల్ల, 5 ఎకరముల మామిడి తోట దగ్ధమైందని సమాచారాన్ని అగ్ని మాపక సిబ్బందికి తెలియచేయగా ఇంచార్జ్ గురయ్య తన సిబ్బంది, సిద్దయ్య, సుభాన్, మల్లి, చెన్నకేశవలతో సంఘటన స్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొన్నారు, ఎన్నో సార్లు విద్యుత్ అధికారులకు వైర్లు కిందకు ఉన్నాయి అని చెప్పినా స్పందించలేదు, విద్యుత్ అధికారుల నిరక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని రైతు, కన్నీటి పర్యంతమై తన ఆవేదనను తెలియచేశాడు, నష్టపోయిన మామిడితోట రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు,

# ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం

- కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు
- విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి
- అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

కడప మే 24 ప్రభాతవార్త

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ విస్తృతి, కేసులు, మరణాల నమోదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మ్నుఖ్యగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఏబోలా వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీచేసిన హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్న ప్రత్యేక మార్గదర్శకాలు, సలహాలు, సూచనల ఆధారంగా ఎబోలా వైరస్ వ్యాప్తి, కేసులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందని మంత్రి ప్రకటించారు. ఆఫ్రికాలోని క్నాగో, ఉగాండా దేశాల్లో ఎబోలా తీవ్రత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో సదరు దేశాల నుంచి రాష్ట్రంలోనికి వైజాగ్, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా వచ్చే ప్రయాణికులు, పర్యాటకులను (ట్రావెల్ హిస్టరీ ఆధారంగా) వైరస్ నిర్ధారణ పరీక్షలు చేసే విషయంలో ఎయిర్ పోర్ట్ అథార్టీ, సదరు జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. వైరస్ లక్షణాలు కలిగిన వారిని వెంటనే క్వారంటైన్ చేసి, పక్కనున్న వారికి కూడా వెంటనే వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. విశాఖ ఓడరేవు అధికారులతో కూడా మాట్లాడి, ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. విమానాల ద్వారా కాకుండా రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారి విషయంలోనూ అవసరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎబోలా వైరస్ పీడిత దేశాల నుంచి దేశంలోని వచ్చే ప్రయాణికుల వివరాలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, ఇందుకు అనుగుణంగా అవసరమైన సమాచారాన్ని సదరు రాష్ట్రాలకు పంపుతోందని తెలిపారు. కొవిడ్ హయాంనాటి అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఏబోలా విషయంలో ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితులు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో ANM, Asha వర్కర్ల నుంచి స్థాయి న్నుచి అందర్నీ వర్చువల్ సమావేశాల ద్వారా అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు.

### ఐసోలేషన్ వార్డులు సిద్ధం

అంతర్జాతీయ విమానాశ్రయాల నగరాల్లోని టీచింగ్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసే ఐసోలేషన్ వార్డుల్లో 15 పడకల చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి వస్తున్న సమాచారాన్ని జిల్లాలకు పంపుతూ అందర్నీ అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఎ ీ పీఈ, వైరస్ నిర్ధారణ పరీక్షల కిట్లు తక్షణ అవసరాలకు సరిపడ ఉన్నాయని తెలిపారు.

### ప్రయాణాలు చేయకపోవడం మంచిది

కేంద్ర ప్రభుత్వం జారీచేసిన అడ్వయిజరీ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప, కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు ప్రయాణించొద్దని మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తిచేశారు. గత మూడు వారాల కిందట ఎబోలో ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన వారు అనారోగ్యంగా ఉంటే జిల్లా అధికారులకు సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి ప్రజలకు సూచించారు. దీనివల్ల అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

### లక్షణాలు

ఎబోలా (బుండిబుగ్యో) వైరస్ కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాల్లోని అనేకమందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం కష్టం. వైరస్ సోకిన వారికి కొన్నివారాలపాటు లక్షణాలు బయటపడవు. దీనివల్ల ఎక్కువ మందికి తక్కువ వ్యవధిలో సోకే అవకాశం ఉంది. సాధారణ జ్వరం, అకస్మాత్తుగా జ్వరం పెరిగిపోవడం, శరీరం మొత్తం బలహీనంగా అనిపించడం, తీవ్ర తలనొప్పి, గొంతునొప్పి, కండరాల నొప్పులు, రోజురోజుకి నొప్పులు తీవ్రమవుతుండటం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, కళ్ల ఎర్రబారడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ బారినపడిన వారిలో కనిపిస్తున్నాయి.

అప్పుల బాధతో

# రైతు బలవన్మరణం

**అరటి పంట నష్టాలతో తీవ్ర మనస్తాపం**

**పొలంలోనే గడ్డి మందు తాగి ఆత్మహత్య**

**రూ.18 లక్షల అప్పులు.. కుటుంబంలో విషాదం**



పులివెందుల, మే 24 , ప్రభాతవార్త :

అప్పుల ఊబిలో చిక్కుకుని మరో రైతు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన వైఎస్సార్ కడప జిల్లాలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఇ.కొత్తపల్లె గ్రామానికి చెందిన రైతు బాల కృష్ణమూర్తి (42) అప్పుల భారాన్ని తట్టుకోలేక పొలంలోనే గడ్డి మందు తాగి మృతి చెందాడు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల మేరకు.. బాల కృష్ణమూర్తికి స్వంతంగా 1.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సాగునీటి అవసరాల కోసం మూడు బోర్లు వేయించగా భారీగా అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చేందుకు అదనంగా ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి పంట సాగు చేశారు. అయితే అరటి పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, పెట్టుబడులు పెరగడం వల్ల తీవ్ర నష్టాలు చవిచూశారు. ఈ క్రమంలో ప్రైవేట్ వ్యక్తుల వద్ద సుమారు రూ.18 లక్షల వరకు అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మనస్తాపానికి గురైన బాల కృష్ణమూర్తి శనివారం సాయంత్రం తన పెద్ద కుమారుడికి ఫోన్ చేసి తాను బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు చెప్పినట్లు తెలిసింది. అనంతరం పొలంలోనే గడ్డి మందు తాగారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను పులివెందుల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వ్యవసాయానికి పెట్టుబడులు పెరగడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రైవేట్ అప్పుల ఒత్తిడి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రొద్దుటూరులో మల్టి పర్పస్

# ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సహకరిస్తా

**కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త




ప్రొద్దుటూరు ప్రజల ఆకాంక్షల మేరకు ప్రొద్దుటూరులో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సహకరిస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో మైస్పేస్ టేక్వాండో కోచ్ సలీం ఆధ్వర్యంలో గత 2 రోజుల నుండి నిర్వహిస్తున్న జాతీయ స్థాయి థైక్వాండో పోటీల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో 12 రాష్ట్రాల నుండి వచ్చిన 954 మంది క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యంతో ఆకట్టుకున్నారు. ముగింపు వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి టాక్టిక్ ఫైట్ లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా థైక్వాండో కోచ్ లు, క్రీడాకారులు ప్రదర్శించిన ఐస్ క్యూబ్ పగలకొట్టడం, ఛాతీపై బండలు పగులగొట్టడం, జంపింగ్ కిక్స్, నాన్ చాక్ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. టాక్టిక్ ఫైట్ లో ప్రథమ స్థానంలో తమిళనాడు, ద్వితీయ స్థానంలో తెలంగాణ, తృతీయ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు అందజేశారు. పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు, కోచ్‌లు కలిసి పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎంపీ అవినాష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో తన పూర్తి సహకారం వుంటుందని ఎంపీ తెలిపారు. కాగా ఈ జాతీయ స్థాయి పోటీలలో ఓవరాల్ ఛాంపియన్సిప్ తెలంగాణ కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానంలో తమిళనాడు, తృతీయ స్థానంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు నిలిచారు. ఇండివిడ్యువల్ ఛాంపియన్సిప్ తెలంగాణ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. కాగా విజేతలకు క్యాడెట్, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగంలో విజేతలైన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ మునిసిపల్ ఛైర్మెన్ పాతకోట బంగారు రెడ్డి, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాతకోట వంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, ఆర్గనైజింగ్ మెంబర్ సలీం, యూత్ థైక్వాండో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సాయ్ కోచ్ సోమేశ్వర రావు చౌహాన్, యూత్ థైక్వాండో అసోసియేషన్ ఏపీ ఛైర్మన్ మోహన్ కృష్ణ, యూత్ థైక్వాండో అసోసియేషన్ తెలంగాణ ఛైర్మన్ రమేష్, తెలంగాణ మెంబర్ రాంబాబు, కడప థైక్వాండో సీనియర్ కోచ్ మాస్టర్ ఉదయ్, డైరెక్టర్ మై స్పేస్ థైక్వాండో అకాడమీ ఛీఫ్ కోచ్ మహబూబ్ బాష, సీనియర్ కోచ్ హరి, ఏపీ యూత్ థైక్వాండో అసోసియేషన్ వైస్ ఛైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెంబడి గుంతలు

కలసపాడు, మే 24 ప్రభాతవార్త:



మండలంలోని పోరుమామిళ్ల గిద్దలూరు రోడ్డు గుంతలు పూసే నాథుడు లేక వాహనదారులు వాహనదారులు వాపోతున్నారు. కానీ ఆ రోడ్డు వెంబడి 24 గంటలు వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. రాత్రులలో తెలియక ఆ గుంతలలో వస్తే కింద పడాల్సిందేనని అనుకుంటున్నారు. అంతేకాకుండా వాన పడితే ఎక్కడ గుంత ఉంటుందో తెలియక ఇబ్బంది పడతామని వాహనదారులు అంటున్నారు. కానీ బుధవారం రోడ్డు వెంబడి వార్త విలేఖరి తనిఖీ చేయగా ఎక్కడ పట్టిన గుంతలే ఉన్నాయి. ఆ గుంతలో లోడుతో వస్తున్న ప్రతి వాహనం రైతులు ఎక్కడ దిగితే గుంతలో పడతామని భయంగా భయంగా పోతున్నారు. అంతేకాకుండా కలసపాడు నుంచి పది కిలోమీటర్ల మధ్యలోనే విపరీతమైన గుంతలు ఉండడంతో దిక్కుబిక్కుమని వాహనాలు నడుపుతున్నారు. ఆ గుంతలలో పడి చచ్చిపోతే గాని బూర్చే పరిస్థితిలో లేరు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని గుంతలను పూడ్చే కార్యక్రమం చేయాలని అనుకుంటున్నారు. అందులో కలసపాడు దాటినాక పురాతనమైన బ్రిడ్జి ఉన్నది అది కూడా ఎప్పుడు పడుతుందోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటూ నడపాల్సిన పరిస్థితి వస్తుంది. ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని గుంతలు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గోవధ నిషేధ చట్టం అమలు చేయండి

**భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



వేంపల్లి మే 24 ప్రభాతవార్త

బక్రీద్ పండుగ సందర్భంగావేంపల్లి పట్టణంలో గోవధ జరగకుండా గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.ఈ మేరకు ఆదివారం నాడు వేంపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తహీర్ హుస్సేన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నాయని ధర్మ శాస్రాలు చెబుతున్నాయని అన్నారు. అలాంటి శాస్రాలను హిందూ సమాజం పాటిస్తూ వస్తోందని అన్నారు. గో హత్య మహా పాతకం అని, గోవుల అక్రమ రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఏ ప్రాంతంలో కూడా గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటి పనులు చేయకూడదనే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. సదరు ఆదేశాలు పట్టణంలో అమలు పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. హిందువుల మనోభావాలను గౌరవించాలని కోరామన్నారు. గోవధ లాంటి చర్యలకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్షి ్మరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామచంద్రా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ బిజెపి నాయకులు మునగల రాము, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి రాజకీయం మాది.. ఫ్యాక్షన్ రాజకీయం మీది

**పులివెందుల అభివృద్ధికి వైయస్ కుటుంబమే కారణం**

**ఫ్యాక్షన్‌కు ముగింపు పలికింది వైయస్ కుటుంబమే**

**పులివెందులను మాఫి యాల కేంద్రంగా మార్చిన టీడీపీ**

**బీటెక్ రవిపై వైసీపీ నేతల ఘాటు విమర్శలు**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

పులివెందుల, మే 24 , ప్రభాతవార్త :

టీడీపీ నేత బీటెక్ రవి వైయస్ కుటుంబంపై చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పులివెందులలోనీ స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ అభివృద్ధి రాజకీయాలకు వైయస్ కుటుంబం ప్రతీక అని, ఫ్యాక్షన్ రాజకీయాలకు పూర్తిగా ముగింపు పలికిన ఘనత కూడా ఆ కుటుంబానిదేనని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడే బీటెక్ రవి ఎమ్మెల్సీగా, ఆయన సతీమణి జెడ్పీటీసీగా గెలిచారని, ప్రజాభిమానం ఉంటే సాధారణ పరిస్థితుల్లో గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో గూండాలు, పోలీసులను అడ్డుపెట్టుకొని అనైతికంగా విజయం సాధించారనే ఆరోపణలు చేశారు.వైయస్ కుటుంబ సభ్యులు ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారైతే ఈరోజు టీడీపీ నాయకులు పులివెందులలో స్వేచ్ఛగా తిరిగేవారా అని ప్రశ్నించారు. 1975 నుంచి జిల్లాలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో రెండు వర్గాల వారిని ఏకం చేసి శాంతి వాతావరణం తీసుకువచ్చిన చరిత్ర వైయస్ కుటుంబా నిదేనని తెలిపారు. 1983లో చంద్రబాబు ఎమ్మెల్యేగా ఓడిపోవడం, బీటెక్ రవి స్వగ్రామంలోనే ఎంపీటీసీగా ఓటమి చవిచూడడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం పులివెందులలో అభివృద్ధి కంటే జూదం, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియాలు పెరిగాయని విమర్శించారు. దివంగత నేత రాజారెడ్డి హత్యను ప్రస్తావిస్తూ, అప్పటి రాజకీయ పరిణామాలపై కూడా టీడీపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు రాజకీయాలు వెన్నుపోటు, కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. ఇకనైనా బీటెక్ రవి వైయస్ కుటుంబంపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని వైసీపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, జిల్లా అధికార ప్రతినిధులు సర్వోత్తమ రెడ్డి, దశరథరామిరెడ్డి, రాష్ట్ర నూర్భాష సంఘం అధ్యక్షుడు రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

కడప మే 24 ప్రభాతవార్త

25 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డిఆర్ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 25 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు.

అసాంఘిక శక్తులపై

# డ్రోన్ కెమెరాలతో నిఘా

**- ఎస్సై తులసీ నాగప్రసాద్**



పెండ్లిమర్రి, మే 24, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాచనూరు గ్రామ పంచాయతీలో ఆదివారం అసాంఘిక శక్తులపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచినట్లు పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించడం, డ్రగ్స్ తదితర వాటిపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏవైనా గ్రామంలో సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. అనవసరంగా గొడవలకు దిగి జైలుపాలు కావద్దని తమ కుటుంబ సభ్యులను పిల్లలను దృష్టిలో ఉంచుకొని వారిని మంచిగా చదివించుకోవాలన్నారు. రౌడీషీటర్లు అల్లర్లకు దిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే గ్రామబహిష్కరణ తప్పవని అలాగే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టేసిన కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి**

ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లిందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఈ విషయమై ఆయన పట్టణంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అందజేసినట్లు విద్యా సామాగ్రి కానీ, 8,9,10 తరగతుల విద్యార్థులకు ట్యాబ్‌లు కానీ, టోఫెల్, ఐబీ విధానాన్ని కానీ ప్రస్తుతం అందిస్తున్నారా, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారా, తల్లికి వందనంగా రూపాంతరం చెందిన అమ్మ ఒడి సక్రమంగా చెప్పినట్లుగా 15000 అర్హులైన అందరు పిల్లలకు అందిస్తున్నారా అని ప్రశ్నించారు. నాడు నేడు మనబడి పనులు కుంటుపడ్డాయన్నారు. అవి చాలక ప్రస్తుత విద్యా సంవత్సరంలో యుద్ధం సాకు చూపి ముడి సరుకు అందుబాటులో లేదంటూ దాదాపు 43 లక్షల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యా సామాగ్రి ని కూడా అందించకుండా చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దెదించడంతో పాటు యావజ్జీవ శిక్ష విధించినా తప్పు లేదన్నారు. స్మార్ట్ కిచెన్ విధానం వలన పర్యవేక్షణ లోపంతో నాణ్యత లేని భోజనం అందడంతో పాటు, సమయానికి విద్యార్థులకు భోజనం అందందని దుయ్యబట్టారు. అదేవిధంగా డీఎస్సీ నియామకాలపై గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ప్రస్తుతం అవకతవకలు జరిగాయనే విషయంలో ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ చంద్రబాబు మరో 10 సంవత్సరాల పాటు కొనసాగితే విద్యా వ్యవస్థ నిర్వీర్యం కాక తప్పదన్నారు. ప్రజలు ఆలోచించి సరైన సమయంలో సరైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మురళీ నగర్ గ్రామ సమీపాన వాసుదేవపురం పోయే రహదారిలో ఆదివారం ఇల్లూరి తరుణ్ కుమార్ రెడ్డి(23) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. చాపాడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన తరుణ్ కుమార్ రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. ఇతను 2014లో స్కూల్ భవనం నుండి కింద పడినట్లు బంధువులు తెలిపారు. అప్పటి నుండి తలనొప్పిగా ఉంది, ఆరోగ్యం సరిగా లేదని అంటుండే వాడని పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు ఇంటి నుండి బయలుదేరి మురళి నగర్ సమీపంలోని గోడౌన్ వెనుక భాగాన ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అన్న సుధాకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వేగవంతంగా స్మశాన రహదారి పనులు

### అభివృద్ధి సంక్షేమం కూటమికే సాధ్యం



**సిద్ధవటం మే 24 ప్రభాతవార్త**

మండలంలోని ఖాజీ పల్లె గ్రామంలో కొన్నేళ్లగా గ్రామంలో ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలకు వెళ్లేందుకు రహదారి లేక అవస్థలు పడేవారు గతంలో రహదారి పనులు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు అధికారులకు ప్రజా ప్రతినిధులకు అర్జీలు పెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదు రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు చొరవతో పంట పొలాల్లో నుండి పెన్నానది లో స్మశానానికి రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్లగా స్మశానానికి వెళ్లేందుకు రహదారి లేక ప్రజలు అవస్థలు పడేవారిని ఓ రైతు ముందుకొచ్చి రహదారి ఏర్పాటుకు తన పొలం ఇచ్చాడని గ్రామపంచాయతీలో తీర్మానం చేసి గ్రామ ప్రజల సహకారంతో స్మశాన రహదారి పనులు వేగవంతంగా చేపడుతున్నామని సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమ్మర్తి జగన్మోహన్రాజు సహకారంతో పనులు జరుగుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత నిమ్మకాయల జగన్ రెడ్డి టిడిపి సీనియర్ నేత బాలకృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేస్తా..

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా

### ఏజీపీగా నియమితులైన రామకృష్ణ రెడ్డి



**పులివెందుల మే 24 ప్రభాతవార్త :**

ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)గా నియమితులైన పులివెందుల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, అడ్వకేట్ రామకృష్ణ రెడ్డిని పులివెందుల టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ డైరెక్టర్ మరియు ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, గంగాధర్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి పాల్గొని రామకృష్ణరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల రామకృష్ణ రెడ్డి కి ఉన్న నిబద్ధత, ప్రజా సేవా దృక్పథం ప్రశంసనీయమన్నారు. న్యాయ వాదిగా పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగానే ఏజీపీ పదవి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మార్తల జగన్ మోహన్ రెడ్డి, తెలుగు యువత నాయకుడు వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ అధికార ప్రతినిధి ఖాసీం తదితరులు పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తనను సన్మానించిన పార్టీ నాయకులకు, శ్రేయోభిలాషులకు రామకృష్ణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**బద్వేలు, మే 24, ప్రభాతవార్త**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో చెన్నంపల్లె సమీపంలోని జగనన్న కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. జయచంద్ర రాజు (39) అనే వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల మేరకు, జయచంద్ర రాజు ప్రతిరోజులాగానే ఆదివారం కూడా పెయింట్ పనికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు. తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో జగనన్న కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఎనిమిది మంది జూదరులపై కేసునమోదు

**చాపాడు. మే 24. ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నక్కలదిన్నే గ్రామంలో 8 మందిజూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. వివరాలలోకివెళితే నక్కల దిన్నె గ్రామమందు జూదంఆడుతున్న జూదరుల వద్ద నుండి 5440 మొత్తంతో పాటు53 పేకముక్కలు స్వాధీనం చేసుకొనికేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ దేవతకు భోణాలు

**లక్కిరెడ్డిపల్లి ; మే 24 ప్రభాత వార్త**



ఆర్తుల ప్రధాత శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం వేలాది మంది భక్తులు భోణాలు సమర్పించి, తల్నిలాలు అర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టూ ప్రక్కల ప్రాంతాల వారే కాకుండా ప్రక్క జిల్లాల నుండి వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండి పోయింది. క్యూలైన్ల ద్వారా భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, పూజారులు చంద్ర, బోస్ బాబు, ప్రసాద్ యాదవ్ లు భక్తులకు ఎటువంటి అసౌకర్యలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమము లో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె, మే 24 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివ

ఆర్టీసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఆదివారం ఆర్టీసి బస్టాండులో పనిచేస్తున్న కార్మికుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి సేవలను క్రమంగా ప్రైవేటీకరించే ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసిని బలహీనపరచి ప్రైవేటు సంస్థలకు అప్పగించడం సరికాదన్నారు. ఎలక్ట్రిక్ బస్సులు నిర్వహణ, డ్రైవింగ్ మెయింటెనెన్స్ తదితర వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన బస్సులను ప్రైవేటు చేతుల్లో పెట్టడం ప్రజా సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగించడమేనని విమర్శించారు. అవుట్‌సోర్సింగ్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలని ఆర్టీసి సంస్థచే వేతనాలు చెల్లించాలని కోరారు. లోడింగ్, అన్‌లోడింగ్ హమాలీలకు ఈఎస్ఐ, పిఎఫ్‌వంటివి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్, గజపతి, రమణనాయుడు, గంగులప్ప, దామోదర్, గంగాధర్, మల్లమ్మ, ఈశ్వరమ్మ, శాంతమ్మ రమాదేవి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైపేరియన్ జట్టు విజయం

**మదనపల్లి మే 24 ప్రభాతవార్త**



వాల్మీకిపురం సి డి సి ఏ జీ వీ ఎస్ సి ఎస్ గ్రౌండ్స్ నందు 14వ రోజు ఉదయం హైపెరియన్, ఆదిత్య బిఆర్ జట్ల మధ్య ప్రారంభం కాగా ఆదిత్య బిఆర్ జట్టు మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కు 225 పరుగులు చేసింది . ఇందులో సోహన్ రెడ్డి 27 బాల్స్ లో 54 పరుగులు సాధించాడు. ఆదిత్య బిఆర్ జట్టు 226 పరుగుల టార్గెట్ తో బరిలో దిగి 6 వికెట్లు కోల్పోయి 206 పరుగులు మాత్రమే చేసి 20 పరుగులు తో పరాజయం పొందింది. ఇందులో తేజ రెడ్డి 54 బాల్స్ లో 97 పరుగులు చేయగా, రెడ్డి రుషీల్ 35 బాల్స్ లో 50 పరుగులు చేసి పోరాడారు. ఇందులో 20 పరుగులు తేడా తో హైపేరియన్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్, ట్రోఫీని. వీసిసి , జీవీఎస్సిఎస్ సీనియర్ ప్లేయర్ భరత్, సిడిసిఏ గ్రౌండ్ ఇంచార్జీ ప్రసాద్ లు ఇచ్చారు. మధ్యాహ్నం జరిగిన పాయ్ వైస్రాయ్, స్పార్టన్ వారియర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగగా ముందుగా బ్యాటింగ్ చేసిన స్పార్టన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కు 211 పరుగులు చేశారు .ఇందులో శేషాద్రి నాయుడు 32 బాల్స్ లో 62 పరుగులు, దినేష్ వర్మ 29 బాల్స్ లో 43 పరుగులు చేశారు. పాయ్ వైస్రాయ్ బౌలర్ శశాంక్ శ్రీవాస్త 3 వికెట్లు తీశారు.తరువాత బ్యాటింగ్ చేసిన పాయ్ వైస్రాయ్ జట్టు బ్యాట్స్ మెన్ 19.2 ఓవర్ లలో 212 పరుగులు చేసి విజయం సాధించారు. ఇందులో జహీర్ అబ్బాస్ 48 బాల్స్ లో 112 పరుగులతో సెంచరీ చేసి మ్యాచ్ ను గెలిపించారు. ఈ మ్యాచ్ లో సెంచరీ సాధించిన జహీర్ అబ్బాస్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్యానెల్ అంపైర్స్ హసన్ షా వల్లీ, కిరణ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ క్రికెట్ విజయ్ గారు, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, సెక్రటరీ సతీష్ యాదవ్, చీఫ్ కోచ్ సునీల్ కుమార్, జీ వీ ఎస్ సి ఎస్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానవుడికి ప్రశాంతమైన జీవితం

**వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త :**



మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రస్తుత సమాజంలో మానవుడికి ప్రశాంతమైన జీవితం సాధ్యమోతుందని రాష్ట్రసేవాదళ్ సంయుక్త సమన్వయ కర్త దుప్పలపూడి రాఘవరావు అన్నారు. ఆదివారం స్థానిక శ్రీషిర్డిసాయిబాబా కల్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా సత్యసాయి సేవా సమితిల యొక్క సాధన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి తత్వం ప్రేమ తత్వం అనే అంశంపైన వక్తలు ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై సాయితత్వంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సత్యసాయి సేవాసమితి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మ్యాచ్ విజేతలుగా ఆదిత్యాబీఆర్, పాయ్ వైశ్రాయ్ క్రికెట్ జట్లు

**వాల్మీకిపురం, మే 24 ప్రభాతవార్త :**



మాన్ అఫ్ ది మ్యాచ్ గా జహీర్ అబ్బాస్

స్థానిక సీడీసీఏ, జీవీఎస్సీఎస్ క్రికెట్ క్రీడామైదానంలో సీపీఎల్2 సీజన్ క్రికెట్ పోటీలు ఆదివారం హోరాహోరిగా జరిగాయి. ఆదివారం ఉదయం జరిగిన లీగ్ మ్యాచ్లలో ఆదిత్యాబీఆర్ క్రికెట్ జట్టు, హైపెరియన్ క్రికెట్లు జట్లు తలపడ్డాయి. తొలత టాస్ గెలిచిన ఆదిత్యాబీఆర్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. అనంతరం 226 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్కు దిగిన హైపెరియన్ క్రికెట్ జట్టు 6వికెట్లు కోల్పోయి 206 పరుగులకు పరిమితమై ఓటమి చెందింది. దీంతో 20 పరుగుల తేడాతో ఆదిత్యాబీఆర్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. అలాగే మధ్యాహ్నం పాయ్వైస్రాయ్ క్రికెట్ జట్టు, స్పార్టన్ వారియర్స్ జట్ల మధ్య జరిగిన హోరాహోరి పోరులో తొలత బ్యాటింగ్ చేపట్టిన స్పార్టన్ వారియర్స్ క్రికెట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన పాయె వైస్రాయ్ క్రికెట్ జట్టు 19.2 ఓవర్లలో 212 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్లలో విశేష ప్రతిభ చూపిన జహీర్అబ్బాస్ మ్యాన్ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ప్యానెల్ అంపైర్స్ హసన్వావల్లి, కిరణ్ లు ప్రతిభ చూపిన జహీర్ అబ్బాస్ తదితరులకు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్కుమార్, కార్యదర్శి సతీష్ యాదవ్, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీధర్కుమార్, అన్నమయ్య జిల్లా క్రికెట్ కోచ్ సునీల్ కుమార్, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందరాజు కుటుంబానికి అండగా ఉంటాం



**లక్కిరెడ్డిపల్లె: మే 24 ప్రభాత వార్త**

మండలంలోని దిన్నెపాడు గ్రామం నరసింహారాజుగారిపల్లె నివాసి, సబ్ స్టేషన్ ఉద్యోగి చిత్రాజు ఆనంద రాజు గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. నరసింహారాజుగారిపల్లెలో ఆనంద రాజు కుటుంబాన్ని ఆదివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆనంద రాజు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి తోడుగా ఉంటామని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

**నివాళులు.**

లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం పర్వతరెడ్డిగారిపల్లెకు చెందిన వైఎస్ ఆర్సిపి కార్యకర్త మండ్ల లక్షీ మ్నారాయణ తల్లి ఈశ్వరమ్మ మృతి చెందారు. పర్వత రెడ్డిగారిపల్లె కు ఆదివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఈశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి వెంకట్రాజు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సుబ్బరాజు, వైస్సార్సీపీ దిన్నేపాడు యువ నాయకులు గజేంద్రా రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు నరసరాజు, గంగరాజు,సుబ్బరాయుడు సుబ్బరాజు, నాగరాజు, మాజీ ఉప సర్పం చ్ రఫీ, దర్బార్, శివరామ రాజు, ఎంపీ వెంకట్రామ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన టిడిపి నాయకులు డా.మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



టిడిపి నాయకులను పరామర్శిస్తున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం, మే 24, ప్రభాతవార్త :**

రామపురం మండలంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి, నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అయోధ్య పురం పట్టాభి రెడ్డి, రాచపల్లి గ్రామానికి చెందిన కొవ్వూరు లక్ష్మిరెడ్డిలను రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు రాష్ట్ర రవాణా , యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లె లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి, నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అయోధ్య పురం పట్టాభిరెడ్డి,రాచపల్లి గ్రామం కొవ్వూరు వాళ్ళ పల్లెకు చెందిన కొవ్వూరు లక్ష్మిరెడ్డిలు అనారోగ్యముతో ఆసుపత్రిలో చికిత్స పొంది వారి వారి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి వారి వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని కొన్ని ఆరోగ్య సమస్య జాగ్రత్తలు కూడా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ వినోద్ కుమార్ రెడ్డి, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ సహదేవ రెడ్డి, మండల టిడిపి నాయకులు ఆగ్రో వెంకటరామిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాటలు అసహ్యంగా ఉన్నాయి

### శాసనసభ్యులు విధులు నిర్వర్తించాలి మాట్లాడే మాటలు పదిమంది గౌరవించే విధంగా ఉండాలి

### మైనార్టీ యువ నాయకులు మాసూమ్ రఫీ

**పీలేరు మే 24 ప్రభాతవార్త:**



ప్రజలతో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే ముఖ్యంగా రాష్ట్ర బాగోగులను సరిచేసే వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర శాసనసభ్యుల దేనిని అటువంటి శాసనసభ్యులు బహిరంగంగా గాని ప్రజలతో గాని మాట్లాడే తీరు హోందాతనంగా గౌరవించబడినదిగా పదిమంది శభాష్ అనే విధంగా ఉండాలే గాని రైల్వే కోడూరు శాసనసభ్యులు మాట్లాడే మాటలు మచ్చగా మిగిలిపోతాయని మైనార్టీ యువ నాయకులు మాసూమ్ రఫీ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కూడా మహిళలపై అసభ్యంగా మాట్లాడడమే కాకుండా ఓ మహిళను వేధించటం ప్రజలకు తెలిసిందే అది మరువకముందే మరో మైనార్టీ మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడటం పురుష అహంకారానికి ముఖ్యంగా అరవ శ్రీధర్ పతనానికి నాంది పలికిందని మైనార్టీ యువ నాయకులు మాసూమ్ రఫీ అన్నారు అదేవిధంగా మనవల్ల మహిళలు ఎటువంటి విషయాలలో బాధపడకుండా చూసుకోవడం గొప్పతనమని ఎందుకంటే తొమ్మిది నెలలు మోసి బిడ్డను కన్న తల్లి కూడా మహిళనని మన తోబుట్టువులు మహిళని కట్టుకున్న భార్య సైతం మహిళనని మన కడుపులో జన్మించిన కూతురు కూడా ఓ మహిళేనని గుర్తించి అహంకారాన్ని వదిలి అందరితో మహిళలను గౌరవించే విధంగా మాటల ఉండాలే తప్ప మహిళలను కించపరిచిన ఏ ఒక్క నాయకుడు చరిత్రలో బాగుపడిన చరిత్ర లేదని ఆయన అన్నారు .గత శాసనసభ ఎన్నికలలో కూడా మహిళా మనుల ఓటర్లతోని శ్రీధర్ గెలుపొందారని అటువంటి మహిళలను పూజించటం తెలుసుకోవాలని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మహిళల పట్ల గౌరవంగా మాటలు ప్రదర్శిస్తే జీవితంలో కొంత భాగం అయిన చేసిన పాపం తొలగిపోతుందని ఆయన అన్నారు.

## నిరుద్యోగ భృతి ఆడబిడ్డ నిధి ఎప్పుడు ఇస్తారు

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి

**పీలేరు మే 24 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి నిరుద్యోగ భృతి గాని ఆడబిడ్డ నిధులని ఇంతవరకు ఇవ్వలేదు దీనికి కారణం కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగులకు ఆడబిడ్డలకు తక్షణమే సమాధానము చెప్పాలని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుకోకుండా మళ్లీ కొత్త హామీలు ఒక్కరిని కంటే 15000 ఇద్దరిని కంటే 30000 నలుగురిని కంటే 45000 ఇస్తానని చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కు మాయ మాటలు చెబుతూ ఇచ్చిన హామీలు మరిచిపోవాలని ప్రజలు మనసును తప్పుదోవ పట్టించాలని మళ్లీ కొత్త పథకాల డ్రామాలాడుతున్నాడని ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తున్నాము. చంద్రబాబు నాయుడు మాయమాటలకు లోబడి అతని చెప్పే దొంగ మాటలు వినకూడదని తెలియజేస్తున్నాను అంతేకాదు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పైన దాడులు తప్ప ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు జీవనాధారము చూపించలేదని తెలియజేస్తున్నాను ఇలాంటి మాయ మాటలను ప్రజలు ఎవరు నమ్మకూడదని నమ్మితే మన జీవితాలు మన బిడ్డల జీవితాలు మనము చేజేతులారా నాశనం చేసుకుంటామని మీ అందరికీ చేతులెత్తి నమస్కరిస్తూ తెలియజేస్తున్నాను. ఇంతవరకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను వెంటనే నిరుద్యోగ భృతి ఆడబిడ్డల నిధి 50 సంవత్సరాల పెన్షన్లు మంజూరు చేసి అమలు చేయాలని తెలియజేస్తున్నాను అలాగే నిరుద్యోగులు ఆడబిడ్డల తల్లిదండ్రులు ఈ మోసపూరిత వాగ్దానాలను రాబోవు కాలములో చంద్రబాబు నాయుడుకి తగిన బుద్ధి చెబుతారని కోరుచున్నాను ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరుద్యోగులు ఆడబిడ్డ ల తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుచున్నాను.

## శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### ఆలయ ఛైర్మెన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్



ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**లక్కిరెడ్డిపల్లి, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ అనంతవరం గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ ఛైర్మెన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య ఈవో శ్రీనివాసులు అధ్యక్షతన 11 కమిటీ సభ్యులతో పాటూ ఛైర్మెన్‌గా సోడి వెంకటేశ్వర్లు యాదవ్ ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనంతరం ఆలయ ఛైర్మెన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఛైర్మెన్ గా నియమితులవ్వడానికి సహకరించిన రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, మంత్రి మేనల్లుడు మోర్యా రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగివున్న లారీని ఢీకొని స్కూటరిస్టు మృతి



లారీని ఢీకొని మృతి చెందిన మంజునాథ్

**పీలేరు, మే 24 ప్రభాతవార్త:**

ఓ ఆగివున్న లారీని స్కూటరిస్టు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి వేపులబైలు పంచాయతీ టీస్టాల్ వద్ద చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. సదుం మండలం ఊటుపల్లెకు చెందిన ఎన్. మంజునాథ (37) వేపులబైలు పంచాయతీలో భారత్ పెట్రోలియం బంకులో పంపుమ్యాన్ గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి ద్విచక్రవాహనంలో పీలేరుకు వచ్చి తిరుగుప్రయాణమయ్యాడు. టీ స్టాల్ వద్ద ఆగివున్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మంజునాథను 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

# కలువలతో లాభసాటి వ్యాపారం..


విజీ అభి

చాలామంది గృహిణులకు ఒక్కోసారి ఖాళీ సమయాన్ని వృథాచేస్తున్నామనే బాధ ఉంటుంది. అయితే కేరళకు చెందిన విజీ అభి ఖాళీ సమయంలో తన మనసుకు నచ్చిన తోట పని చేస్తోంది. వందల రకాల లిలీలను పెంచుతూ నెలకు రూ.లక్షకు పైగా ఆదాయాన్నీ అందుకుంటుందీ. ఎలానో తెలుసుకుందాం...

ఇంట్లో పని అవ్వగానే ఎప్పుడెవప్పుడు గార్డెన్‌లోకి వెళ్దామా అని ఎదురు చూస్తుంటుంది విజీ. తన గార్డెన్‌లోకి అడుగుపెట్టగానే రకరకాల రంగుల లిలీలు స్వాగతమిస్తాయి. ఫుల్‌టైం గార్డెనర్ కాకుముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసేదట. అయితే పిల్లల ఆలనాపాలన చూసుకోవటం కోసం తన ఉద్యోగాన్ని వదిలేసింది. అయితే సొంతగా ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉండేది. దాంతో ఎంతో ఇష్టమైన గార్డెనింగ్‌ను



ఎంచుకుంది. అందులో బొగైన్ విలియాలూ, ఆర్చిడ్లూ, గులాబీలనూ పెంచేది. అప్పుడు సామాజిక మాధ్యమాల్లో.. ఎంతోమందికి రకరకాల మొక్కలు కొనాలనే ఆసక్తి ఉందని గమనించి, వాటర్ ప్లాంట్స్‌ను పెంచుదామనుకుంది. ఇంటర్‌నెట్‌లో గార్డెనర్స్, ప్లాంటర్స్ సోషల్ మీడియా గ్రూపుల్లో చేరి మొక్కల పెంపకానికి సంబంధించిన మెలకువలు నేర్చుకుంది. అలా ఇంటర్నేషనల్ వాటర్ లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో చేరి, విదేశాల్లో ఉన్న గార్డెనర్ల సూచనలూ తీసుకునేది. ప్రస్తుతం వంద రకాలకు పైగా వాటర్ లిలీలను తన గార్డెన్‌లో పెంచడమే కాకుండా సొంతగా 'నింఫేయాశ్రీ' అనే కొత్త హైబ్రిడ్ రకాన్నీ ప్రపంచానికి పరిచయం చేసింది. మార్కెట్లో వాటర్ లిలీలకు ఉన్న డిమాండ్‌ను తెలుసుకున్న విజీ, వాటిని ఫేస్‌బుక్ ద్వారా విదేశాలకూ సరఫరా చేసేది. సీజన్లో అయితే నెలకు రూ.లక్షకు పైనే ఆదాయం వస్తోంది. 'ఇంట్లో కూర్చొని, నాకు నచ్చిన పనిచేసుకుంటూ ఆదాయాన్నీ పొందుతున్నా. అంతకంటే కావాల్సిందేముంది' అంటారు విజీ.

# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..

భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్ధాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలి స్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.



**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే



కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలమంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!

# తమలపాకు పండింది..



**అమ్మాయి అరచేయి..** ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు.

ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్ల కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను



వేసు కోండి. ఆరిన తరువాత కడిగేసి చూసు కోండి. అచ్చమైన గోరిం టాకు లాగే పండుతుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం

# గోధుమ మిఠాయి

**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నర కప్పు, పాలపొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు,



బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.

**తయారీ :** వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకోవాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్ల పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.

# బర్నవుట్ అవుతున్నారా ?

ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలనిపిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు.



ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్యమైంది. పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపే నిర్లిప్తత మొదలవుతుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితిసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్సాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది.

**తక్షణం కాకపోతే..** కొన్ని పనులు ముఖ్యమైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటాయించు కోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితా లుంటాయి.

**ప్రతిరోజూ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించు కోవాలి. వాటిని ప్రణాళికమేరకు

# పిల్లలు బొమ్మలు వేస్తున్నారా!

అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు. ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరే ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగులద్దుతున్నారో అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టేస్తాయి. వాటిని విరిచేయడం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని



వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందు కొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ'నే ఉపాయం. ఏం లేదండీ.. కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక



వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు?

# ఇవి పంచుకుంటున్నారా..

ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో



భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయో గించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్ల కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవ డానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# దానాలు ఫలించాలంటే..

దానం ఓ మహత్తర కార్యం. నువ్వు ఏ దానం అయినా చేయి కాని కుటుంబ అవసరాలు, నీ జీవితానికి సంబంధించినవి తీర్చుకుని దానం చేయి. అలా కాకుండ కొంత మంది మాకు దానం చేస్తే పుణ్యం వస్తుంది. మేము స్వర్గ సుఖాలు పొందవచ్చని మూఢంగా దానాలు చేస్తుంటారు. కుటుంబంలో కొడుకులు కావొచ్చు. కూతుర్లు కావొచ్చు వాళ్ల అవసరలకు కొంత మంది, వాళ్ల అనారోగ్యంగా ఉన్నా ఖర్చు పెట్టరు. వేలకు, వేలు వివిధ సంస్థలకు డబ్బు దానం చేస్తుంటారు. అది వారి సొంత డబ్బు అయినా ఎంతో కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకుని దానం చేస్తే బాగుంటుంది. ఇది కొంత మందికి నచ్చదు. అందుకే హతమార్చడం చేస్తున్నారు. ఉదాహరణకు ఓ ముదుసలికి నెల, నెల ప్రభుత్వ పింఛను వస్తుంది. ఆవిడను కొడుకు,కోడలు తరిమివేశారు. కూతురు ఇంటికి వచ్చినా ఆమె చేసే దానాలకు అంతులేదు కూతురు అనారోగ్యంగా ఉన్నా, ఏమి పట్టనట్లుగా డబ్బు దానం చేస్తుడటం ఆమె మూర్ఖత్వం. అట్టి దానాలు ఎప్పటికి ఫలించవు. వీళ్లేమో మేము దానాలు చేశాం మాకు పుణ్యం వస్తుంది అనుకుంటారు. నిజానికి వారు పాపం మూట గట్టుకుంటారు. మా డబ్బు పేదలకు చేరుతుంది కదా అనుకుంటారు. కానీ నీకు అన్ని సమాకూర్చే నీ వాళ్లకు నీవు ఏమి ఖర్చు పెట్టవు. నేను అంత చేశాను, ఇంత చేశాను అని వాళ్లకు మనసులో ఉండొచ్చు కాని ఏవి నీకు మంచి జరగదు. అవసాన దశలో నీవు నీ కుటుంబ సభ్యులు, వాళ్ళ రోగాలకు డబ్బు ఖర్చు పెడితే అదే నీకు పుణ్యం. నువ్వు చేసేది దానం అయినా, ఆ దానంలో నీ వాళ్ల కూడ ఉన్నారు. నీ వాళ్లకు ఖర్చు పెడితే ఆ పన్నులకు పెట్టినట్లే. ఇప్పటికైనా ఎవరైనా డబ్బు దానం చేయాలిసివస్తే ముందు కుటుంబ అవసరాలు, తర్వాత దానలు చేస్తే అనంత ఫలితం వస్తుంది. భగవంతుడు కూడ వున్న దానిలో కొంచెం నాకు ఇస్తే నీకు పుణ్యం కలుగుతుంది అని మన పురాణ గ్రంధాలలో, వివిధ మత గ్రంధాలలో కూడ ఉంది. మొత్తానికి వున్న దానిలో దానంచేస్తే కలిగే ప్రయోజనాలు ఎన్నో.



**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# ఆ అపోహ వద్దు !

అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారిలో అమ్మాయిలే ముందుంటారు కదా! దానికోసం చేయని డైటింగులు, శారీరక వ్యాయామాలుండవు. అంతేకాదు, వారు బరువు పెరగకుండా ఉండేందుకు ఆహారాన్ని చాలవరకు పరిమితం చేసుకుంటారు. ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. దీనివల్ల తరవాత వారికి తినాలని ఆసక్తి కొద్దీ తిన్నా పొట్ట కుంచించుకుపోయి, ఆహారం కాస్త ఎక్కువైనా వాంతులు అవుతుంటాయి. నెమ్మదిగా ఇదే వ్యాధిలా కూడా మారుతుంది. దీనినే



అనోరెక్సియా అంటారు. ఈ లక్షణం ఉన్నవారు ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. అయితే ఈ లక్షణాలు, టీనేజీ అమ్మాయి ల్లోనూ, ముప్పైల్లోపు స్త్రీలలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల పోషకాహారలోపానికి గురవ్వడమే కాకుండా, మెదడు, గుండె, మూత్రపిండాలతో సహా శరీరంలో ప్రతి అవయవం దెబ్బతినే ప్రమాదం ఉందట. దీనిని అదుపు చేయాలంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించి ఆహార నియమాల్లో మార్పులు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కాబట్టి అమ్మాయిలు ముందు మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎన్ని జాగ్రత్తలు అయినా పాటించవచ్చు.

## నందలూరులో ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ



**నందలూరు, మే 24 ప్రభాతవార్త:**
మండలంలోని నూతనంగా ఏర్పాటు చేసిన 'ఏ స్క్వేర్ క్రికెట్ అకాడమీ' ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ఉత్సాహభరితంగా ముగిసింది. ఆరు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో రూపొందించిన క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ టోర్నీలో నందలూరు ఏ స్క్వేర్ క్రికెట్ అకాడమీ, హైదరాబాద్ అశ్విన్ క్రికెట్ అకాడమీ, తాడిపత్రి ఆర్డీటి సబ్ సెంటర్, కడప ఛాంపియన్స్ జట్లు పాల్గొన్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో తాడిపత్రి ఆర్డీటి సబ్ సెంటర్ జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యెద్దల విజయ సాగర్ విజేత జట్టుకు ట్రోఫీలు, మెమెంటోలు అందజేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన కే. తన్విక్ రెడ్డి "బెస్ట్ బ్యాట్స్‌మన్", రసూల్ "బెస్ట్ బౌలర్" అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు మహమ్మద్, జయచంద్ర రెడ్డి, రమణ, కోచులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**వేంపల్లె మే 24 ప్రభాతవార్త**
స్థానిక డా.ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక బాషా హాస్పిటల్ లో ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు డా.వంశీ విహారి చే క్యాన్సర్, తదితర వాటిపై వైద్య సేవలను అందజేశారు. క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరికీ అప్రమత్తత చాలా అవసరమని, ముందస్తు జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని డా.బాషా వెల్లడించారు. ప్రతి ఏటా దాదాపు 14 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, 89 లక్షల మంది క్యాన్సర్ తో ప్రాణాలు కోల్పోతున్నారని నిపుణులు చెబుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల క్యాన్సర్ సమస్యలపై ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే నయమయ్యే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండి, నివారణకు అవగాహనతో పాటు చర్యలు తప్పనిసరి పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎఫ్ బాషా,డాక్టర్ షాహీన్,తదితరులు పాల్గొన్నారు,

## నేడే మెగా జాబ్ మేళా

**బ్రహ్మంగారిమఠం మే 24 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం జరిగే మెగా జాబ్ మేళాను మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప లోని కొప్పర్తి నందు నిర్మించిన ఛానల్ పే కంపెనీ వారితో సంప్రదించి మా కళాశాలలో సోమవారం మెగా జాబ్ మేల నిర్వహించి బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించి వారి నిరుద్యోగతను తొలగించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా మా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకుగాను 10వ తరగతి ఆ పైన విద్యా అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చునని ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఉద్యోగం పొందిన వారికి ఆకర్షణీయమైన జీతముతో ఉచిత భోజనం వసతి రవాణా సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం కంపెనీవారు కల్పిస్తారని కావున బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం పొందగలరని ఆయన తెలిపారు.

## ఏంఎల్ఎకి ఆత్మీయ సన్మానం



**సుండుపల్లె, మే 24, ప్రభాతవార్త :**
మదనపల్లి ఏంఎల్ఎ షాజహాన్ బాష ఎన్టీఆర్ 104 వ జయంతి వేడుకలు సందర్భంగా ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ వారి ఆహ్వానం మేరకు కువైట్ దేశంలోని పర్వానియా ప్రాంతం లో ఉన్న ద్వైహి రెస్టారెంట్ నందు సుగవాసి యువసేన అధ్యక్షులు కంచన. రెడ్డిశేఖర్ అధ్యక్షతన ఏపీ టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు పఠాన్. ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలియజేసాడు. ఈ సందర్భంగా ఏంఎల్ఎ మాట్లాడుతు కువైట్ దేశంలో ఉద్యోగం వ్యాపారాలు చేసుకొంటూ టిడిపి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న అందరిని అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పార్టీ నాయకులు కాదురున్, వెంకట్ బుజ్జి, వెంకట రామ రాజు, మొహ్మద్ ఆలీ, ఇమ్రాన్, అజ్మత్, న్యామత్, జావిద్, వేణు రాజు, తిరుపతి రాజు, నాగేంద్ర, సహదేవ, జిలాన్ భాషా, అనీఫ్, ప్రసాద్, షరీఫ్ శ్రీనివాస్ రాజు అందరు షాజహాన్ బాషకు పూల బొకేలతో సత్కరించడం జరిగింది.

## మూగజీవాలకు నీళ్లు ఆహారం

**మైదుకూరు, మే 24, ప్రభాతవార్త:**
మైదుకూరు పోరుమామిళ్ల కనుమలోని ఘాట్ రోడ్డులోని అటవీ ప్రాంతంలో రహదారిలోని నల్లమల అభయారణ్యంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు వన్యప్రాణుల కు నీరు ఆహారం అందించి వాటి ఆకలి తీర్చడం జరిగింది. వన్యప్రాణులకు దాత భూమిరెడ్డి సురేష్ సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో, కోగటం కొండారెడ్డి,రాజాల విక్రమ్, బాష తదితరులు పాల్గొన్నారు. ఇలాగే ఎవరైనా మీరు కూడా మాతో మూగజీవాలకు సేవా కార్యక్రమాలు చేయాలి అనుకుంటే మైదుకూరు నేస్తం సేవా సంస్థ వారిని సంప్రదిస్తే వారు మీ పేరు మీద వన్యప్రాణులకు నీరు ఆహారం చేయగలమని తెలిపారు.



# ఏడు సంవత్సరాలలోపు శిక్షార్హమైన నేరాలకు అరెస్టు మినహాయింపు మాత్రమే నియమం కాదు

### (ఇటువంటి కేసులలో సెక్షన్-35(3) బిఎన్ఎస్ఎస్ నోటీసు తప్పనిసరి-సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, మే 24 ప్రభాతవార్త:**
ఏడు సంవత్సరాలకంటే తక్కువ జైలు శిక్ష పడే నేరాలకు సంబంధించిన కేసులలో నిందితుడిని అరెస్టు చేయడానికి బదులుగా బియన్ఎస్ఎస్ సెక్షన్-35(3) క్రింద విధిగా నోటీసు జారీ చేయాలనేది పోలీసులు పాటించవలసిన మొట్టమొదటి నియమమని తెలుసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం నొక్కి వక్కాణించింది. ఏడేళ్ళ వరకు జైలు శిక్ష విధించదగిన నేరం చేసినట్లు ఆరోపించబడిన నిందితులకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్-35(3) క్రింద నోటీసు జారీ చేయడం పోలీసులకు తప్పనిసరి అని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. బియన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 35(3) క్రింద నోటీసు జారీ చేయాలనే తప్పనిసరి నిబంధనను పాటించనంతవరకు ఏడేళ్ళ కంటే తక్కువ జైలు శిక్ష విధించదగిన నేరాలకు సంబంధించి ఎటువంటి అరెస్టు చేయరాదని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ మరియు ఎన్ కోటేశ్వర సింగ్ లతో కూడిన ధర్మాసనం పేర్కొనింది. ఏడేళ్ళ వరకు జైలు శిక్ష విధించదగిన నేరాలకు సంబంధించి భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 లోని సెక్షన్-35(3) క్రింద నోటీసులను అన్ని కేసులలో తప్పనిసరిగా జారీ చేయాలా? అనే కీలకమైన అంశాన్ని కోర్టు పరిశీలిస్తూనే మరోసారి అరెస్టుల గురించి పోలీసులకు క్లాసు తీసుకుంది. అరెస్టు చేయడానికి ముందు అరెస్టు ఎందుకు అనే ప్రశ్న వేసుకోమని కూడా హితవు చెప్పింది. పోలీసు అధికారి ఆ చర్య చేపట్టేముందు అరెస్టు అవసరమా? లేదా ? అని తనను తాను ప్రశ్నించుకోవాలని కూడా తెలియజేసిందది చట్టం పోలీసులకు అరెస్టు అధికారాలను కల్పించింది కనుక ప్రశ్నించడం వంటి అస్పష్టమైన సాకులతో యాదృచ్ఛిక అరెస్టులు చేయకూడదు. పోలీసులకు ఉండే అరెస్టు అధికారం కేవలం చట్టబద్ధమైన విచక్షణ మాత్రమే. రొటైన్‌గా తీసుకునే చర్య కాదు. అదొక మినహాయింపు మాత్రమే. తప్పనిసరి అయితే తప్ప అరెస్టు చేయకూడదు. అరెస్టు అధికారాన్ని చాలా తక్కువగా ఉపయోగించాలి అని స్పష్టం చేసింది. అరెస్టుకు గల కారణాలను లిఖిత పూర్వకముగానూ మరియు తెలిసిన భాషలో తెలియజేయడం రాజ్యాంగ బద్ధమైన ఆదేశం అనికూడా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అన్ని చట్టాల క్రింద అన్ని నేరాలలో సుప్రీం కోర్టు దీనిని తప్పనిసరి చేసింది. నిబంధనలను పాటించకపోతే అరెస్టు "చట్టవిరుద్ధం" గా మారుతుంది. ఆ వ్యక్తిని విడుదల కూడా చేయాల్సివస్తుంది. అరెస్టు అవసరమైతే ముందుగా తమ అంతరంగంలో దాని గురించి తర్కించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం పోలీసులకు చెప్పింది. న్యాయస్థానం తన చర్చ సందర్భంగా ఒక పోలీసు అధికారి దర్యాప్తులో భాగంగా చేసే అరెస్టు అనేది ఒక నిర్దిష్ట కేసులోని వాస్తవాల ఆధారంగా వర్తింపజేయడానికి "విచక్షణాధికారం పై ఆధారపడి ఉంటుంది. అదొక ఐచ్ఛిక ఎంపిక" అని కూడా పేర్కొనింది. వారెంటు లేకుండా పోలీసు అధికారి ఓ వ్యక్తిని అరెస్టు చేయగల పరిస్థితులను బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35 నిర్దేశిస్తుంది. బిఎన్ఎస్ఎస్ సెక్షన్-35(1)(బి)(ఐ) ప్రకారం నిందితుడు ఒక నేరం చేశాడని నమ్మడానికి పోలీసు అధికారికి ఒక కారణం కనిపించినపుడు మాత్రమే అరెస్టు చేయవచ్చని తదుపరి నేరాలు జరుగకుండా నిరోధించడం, దర్యాప్తు సరియైన దిశగా సాగేలా సులభతరం చేయడం, సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడం, సాక్షులను రక్షించడం లేదా కోర్టు ముందు నిందితుడి హాజరును నిర్ధారించడం వంటి ఒక నిర్దిష్ట ప్రయోజనం కొరకు సెక్షన్-35(1)(బి)(ఐఐ) ప్రకారం కస్టడీ అవసరమని సంతృప్తి చెందినపుడు మాత్రమే అరెస్టు చేయవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. వేరే మాటల్లో చెప్పాలంటే ఒక చట్టబద్ధమైన అరెస్టుకు సెక్షన్-35(1)(బి)(ఐ) కి ఏక కాలంలో కట్టుబడి ఉండడంతో పాటు సెక్షన్-35(1)(బి)(ఐఐ) క్రింద పేర్కొన్న కనీసం ఒక ఆవశ్యక షరతు కూడా ఉండాలి. అంతే కాకుండా బిఎన్ఎస్ఎస్ లోని సెక్షన్-35(1)(బి) క్రింద అన్ని షరతులు నెరవేరినప్పటికీ తప్పనిసరిగా అరెస్టు చేయాల్సిన అవసరం లేదు. పోలీసు అధికారి అరెస్టు చేయాలా? వద్దా? అనేది ఖచ్చితంగా ముందుగానే తగు జాగరూకత కలిగి నిర్ధారించుకోవాలని కోర్టు నొక్కి వక్కాణించింది. అదనంగా పోలీసు అధికారులు నిందితుని అరెస్టు చేయడానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా నమోదు చేయాలి. బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్ 35 (3) ప్రకారం నిందితుడిని అరెస్టు చేయడానికి బదులుగా హాజరు కావడానికిగాను అధికారి నోటీసు జారీ చేయవచ్చు ఈ నిబంధన అన్ని కాగ్నిజబుల్ నేరాలకు వర్తిస్తుంది అయితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించదగిన నేరాల విషయంలో ఈ నిబంధనను బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్-35(1)(బి) మరియు అరెస్టు చేయడానికి లేదా అలా చేయవలసిన అవసరం లేనపుడు కూడా కారణాలను లిఖిత పూర్వకంగా అందించాలని నిర్దేశించే నిబంధనతో కలిపి చదవాలని(రెడ్ విత్) కోర్టు పేర్కొనింది. ఈ నిబంధన సెక్షన్-35(3) క్రింద నోటీసు అందుకున్న వ్యక్తి దానికి కట్టుబడి హాజరైనంత వరకు సెక్షన్-35(5) ప్రకారం అతనిని అరెస్టు చేయడం కుదరదని చెబుతూ కోర్టు ఇలా వ్యాఖ్యానించింది. "ఏడు సంవత్సరాల వరకు శిక్ష విధించదగిన నేరానికి సంబంధించి నిందితుడికి లేదా సంబంధిత వ్యక్తికి బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్-35(3) క్రింద నోటీసు ఇవ్వడం అనేది నియమం అయితే బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్-35(1) (బి) రెడ్ విత్ సెక్షన్-35(6) క్రింద అరెస్టు అనేది స్పష్టంగా ఒక మినహాయింపుగానే ఉంటుందని చెప్పడానికి మాకు ఎటువంటి సంకోచం లేదు". సతేందర్ కుమార్ అంటిల్ ఎదిరి సిబిఐ కేసు (ఐఐ), జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్ మరియు ఎన్. కోటేశ్వర సింగ్‌లతో కూడిన ధర్మాసనం బిఎన్ఎస్ఎస్ సెక్షన్-35(3) క్రింద నోటీసుకు కట్టుబడకపోవడం అరెస్టును సమర్థించదని కోర్టు తీర్పునిచ్చిందని గమనించాలి. అరెస్టు అనేది చివరి ప్రయత్నంగా మాత్రమే చేపట్టవలసిన చర్య అని దర్యాప్తు సంస్థ అరెస్టు ఆవశ్యకతపై ఆలోచించిన తరువాతే దీనిని ఉపయోగించాలని కూడా కోర్టు నొక్కి చెప్పింది. అయితే బిఎన్ఎస్ఎస్ సెక్షన్-35(6) క్రింద అరెస్టు చేసేటపుడు సెక్షన్-35(3) నోటీసు జారీ చేసే దశలో పరిగణించిన వాటికి భిన్నమైన క్రొత్త సాక్ష్యాలు లేదా అంశాలపై పోలీసు అధికారి ఆధార పడాల్సిన అవసరం ఉందా? లేదా? అనే విషయాన్ని ధర్మాసనం పరిశీలించలేదు. ఈ తీర్పులో అంటే సతేందర్ కుమార్ అంటిల్ ఎదిరి సిబిఐ(ఐఐఐ) కేసులో ధర్మాసనం సరిగ్గా ఇదే విషయాన్ని సుస్పష్టం చేసింది. "బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్-35(3) క్రింద హాజరు కావాలని కోరుతూ నోటీసు జారీ చేసిన తరువాత సెక్షన్-35(6) క్రింద అరెస్టు చేసేటపుడు సదరు నోటీసు జారీ చేసే సమయంలో ఉన్న పరిస్థితులు మరియు అంశాలను పోలీసు అధికారి తదుపరి అరెస్టు చేసేటపుడు పరిగణనలోనికి తీసుకోకూడదు". అని పేర్కొంది. అంతేకాకుండా బిఎన్ఎస్ఎస్-2023 లోని సెక్షన్-35(3) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా సెక్షన్-35(1)(బి) రెడ్ విత్ సెక్షన్-35(6) క్రింద పోలీసు అధికారుల అరెస్టు అధికారం ఒక సాధారణ విషయం కాదని అది ఒక మినహాయింపు మాత్రమే అని మరియు సదరు అధికారాన్ని వినియోగించేటపుడు పోలీసు అధికారి అప్రమత్తంగానూ మరియు నెమ్మదిగానూ వ్యవహరించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం పోలీసు అధికారులకు ఆదేశాలను కూడా జారీ చేస్తూ తే.15-01-2026 దీన ఈ తీర్పును వెలువరించింది. (శీర్షిక: సతేందర్ కుమార్ అంటిల్ ఎదిరి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, మరొకరు ఎం.ఎ.2034/2022 ఇన్ ఎం.ఎ.1849/2021 ఇన్ ఎస్ఎల్‌పి(క్రిమినల్) 5191/2021)

### చంద్రబాబు మెప్పు కోసం

# వైయస్ కుటుంబ సభ్యులపై విమర్శలు తగదు

- అభివృద్ధిలో పోటీ పడాలని టీడీపీకి సవాల్
- ఆశ్రయం ఇచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబుది
- వేముల మండలంలో ప్రజల దాహార్తిని తీర్చాలి
- పార్థసారథి రెడ్డిపై వేముల వైకాపా నేతల తీవ్ర ఆగ్రహం


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వేముల మండల నాయకులు

**పులివెందుల మే 24 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి వైఎస్ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను వేముల మండల వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ భయపరెడ్డి తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి మాట్లాడుతూ పార్థసారథి రెడ్డి వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉన్నాయని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి మా అధినేత జగన్మోహన్ రెడ్డి నేను గాని మా నాన్నగానీ అనుకోని ఉంటే మా తాతను చంపిన వాళ్ళు బ్రతికి ఉండే వారు కాదని మాకు ఫ్యాక్షన్ రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్నీ ఉంచాలనే ఉద్దేశంతోనే శాంతియుతంగా ఉన్నామనీ చెప్పారన్నారు. వాస్తవానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లో 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారని వారు అనుకుని ఉంటే నీవు బ్రతికి ఉండేవాడివా అంటూ పార్థసారథి రెడ్డిని ప్రశ్నించారు. నాడు వైఎస్ఆర్ కూడా రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ ఫ్యాక్షన్ లేకుండా చర్యలు తీసుకున్నారన్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్ రహిత రాజకీయాలకు వైఎస్ కుటుంబం కట్టుబడి ఉందని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. వైఎస్ రాజారెడ్డి మైనింగ్ దోపిడీలు చేశారంటూ పార్థసారథి రెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆయన ఖండించారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేముల మండలంలో జరుగుతున్న మైనింగ్ వ్యవహారాలపై ప్రజలు చర్చించుకుం టున్నారని వ్యాఖ్యానించారు. మైనింగ్ అంశంలోనే తమ నాయకుడు వేల్పుల రాముపై దాడి జరిగిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. టీడీపీ నాయకులు వైకాపాను "గొడ్డలి పార్టీ"గా విమర్శించడం తగదని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విషయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే జరిగిందని, చంద్రబాబు నాయుడు వద్ద మెప్పు పొందేందుకు చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదని మండిపడ్డారు. అనంతరం జడ్పీటీసీ భయపరెడ్డి మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం వైఎస్ కుటుంబంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన పనులను ప్రజలే పోల్చి చూస్తున్నారని తెలిపారు. వేముల మండలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఆర్భాటంగా మోటార్లు ఆన్ చేసి నీటి విడుదల పేరుతో ప్రచారం చేసి రెండు రోజుల్లోనే నిలిపివేశారని విమర్శించారు. గతంలో కళకళలాడిన వేముల చెరువులు ప్రస్తుతం నీటి ఎద్దడితో కొట్టుమిట్టాడుతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, అభివృద్ధిలో పోటీ పడాలని టీడీపీ నాయకులకు హితవు పలికారు. అనవసరమైన అసబంధ మైన మాటలు మానీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడితే బాగుంటుందని లేకపోతే సహించేది లేదని అందుకు తగు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మండలం నాయకులు నారాయణ, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధా కృష్ణా, డిసిసి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, నాగ భూషణం, చలమా రెడ్డి, శివారెడ్డి, మల్లారెడ్డి, చలపతి, గంగాధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య లేకుండా చూడండి

### మాజీ సర్పంచ్ బాలంకి రెడ్డి



**కలసపాడు, మే 24 ప్రభాతవార్త:**
మండలంలోని రామాపురం గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని వైయస్సార్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ బాలంకి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రామాపురం గ్రామంలో నీటి సమస్య లేకుండా చూశానని తెలిపారు. అంతేకాకుండా ఆ గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. మండల ఎంపీడీవో చొరవ తీసుకొని నీటి సమస్య లేకుండా చేయాలని కోరారు.

## విద్యుత్ మోటార్ల వద్ద వయర్ చోరీ

**దువ్వూరు, మే 24, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మూడిళ్లపల్లె గ్రామ పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద ఉన్న వయర్లు చోరీకి గురైనట్లు పలువురు రైతులు తెలిపారు. మోటార్ వద్ద నుండి విద్యుత్ స్తంభం వరకు ఉన్న వయర్ ను కత్తిరించుకొని వెళ్లిపోయారని రైతులు వాపోయారు. ఒక్కొక్క విద్యుత్ మోటార్ వద్ద సుమారు 20 మీటర్ల వయర్ ఉంటుందని, మీటర్ కనీసం 200 రూపాయలు చేస్తుందని మొత్తం 6వేల రూపాయల వరకు నష్టపోతున్నామన్నారు. శనివారం రాత్రి మూడిళ్లపల్లె గ్రామ పొలాల్లో సుమారు 10 మంది రైతులకు చెందిన విద్యుత్ మోటార్ల వద్ద వయర్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. గత 10, 15 రోజుల నుండి దువ్వూరు మండలంలో తరచూ విద్యుత్ మోటార్ల వద్ద వైర్లు చోరీకి గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పారిశ్రామిక అభివృద్ధి కమిషనర్‌గా గొర్రె శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు, మే 24, ప్రభాతవార్త**
ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది సీనియర్ బిజెపి నేత గొర్రె శ్రీనివాసులను ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కమిషనర్‌గా ఎఫ్ఐఆర్‌డి సంస్థ నియమించింది. ఈ మేరకు ఆయన బెంగుళూరులో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ డివిజనల్ జోన్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కమిషనర్‌గా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ఎఫ్ఐఆర్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ అయానుల్లాఖాన్, సౌత్ ఇండియా చైర్మన్ అరవింద్ గోవిందప్పల చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎపిలో విజయవాడ జోన్ కేంద్రంగా శ్రీనివాసులు ఆరేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు ముందుకువచ్చి పెట్టుబడులు పెట్టే వారు అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం, కాలయాపన జరగడం వాటికి పరిష్కార మార్గంగా కేంద్రం ఈ సంస్థ ద్వారా సులభతరం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమలు ఏర్పాటు చేసే వారితో పాటు జాతీయ, అంతర్జాతీయ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ సంస్థ సహకారాన్ని అందించి త్వరితగతిన పరిశ్రమలు ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసేలా కృషి చేస్తుంది. అంతే కాకుండా సబ్సిడీ కింద పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి సబ్సిడీ కూడా త్వరితగతిన ఇచ్చేలా చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా ఎపిని మూడు జోన్ లుగా విభజించి, విజయవాడ జోన్ కు కమిషనర్ గా శ్రీనివాసులు ను నియమించింది. ఈ జోన్ పరిధిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి, విజయవాడ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కేటాయించారు. ఈ నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం కమిషనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతకాలంగా నేను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవిని అప్పగించారని, ఈ పదవి ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ పదవి ద్వారా పూర్తిస్థాయిలో ప్రజాసేవ చేసేందుకే కేంద్ర ప్రభుత్వం తనను నియమించిందని, పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.




## ఎలక్ట్రీషియన్ స్టాల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త**
ది ప్రొద్దుటూరు ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రీషన్ స్టాల్స్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషన్ సంబంధించిన కార్మికులకు ప్రభుత్వం అంగీకరకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు వాటిని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదుకొవాలని ఆయన ఆకర్షించారు అనంతరం గృహపకరమైన ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రొద్దుటూరు ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే దస్తగిరి సెక్రెటరీ మదన గోపాల్ మరియు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో

# ఆర్ఓపి స్క్రీనింగ్ పై అవగాహన కల్పించిన వైద్యులు



**ప్రొద్దుటూరు మే 24 ప్రభాతవార్త**
ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నెలలు నిండకుండా పుట్టిన నవజాత శిశువులలో ఆర్ఓపి స్క్రీనింగ్ పై ప్రముఖ వైద్యులు అవగాహన కల్పించారు ఆదివారం స్థానిక ఎస్ కే గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నవజాత శిశువుల కంటి పరీక్షలపై ప్రముఖ వైద్యులు అవగాహన కల్పించారు ప్రధానంగా డాక్టర్ సుభద్ర జలాలి డాక్టర్ కావ్య మాధురి డాక్టర్ మనోజ్ శెట్టి డాక్టర్ సాయి అభినందన్ డాక్టర్ మోనిక రెడ్డి డాక్టర్ శశిబిందు మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ విజయ్ కుమార్ ఎన్ బ్లెస్ ప్రాజెక్ట్ మేనేజర్ హుస్సేన్ భాష మరియు కోఆర్డినేటర్లు ఈ అవగాహన కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నవజాత శిశువులలో ఆర్ఓపి స్క్రీనింగ్ ఆవశ్యకత గురించి నిపుణులు వివరించారు రెడ్ రిఫ్లెక్స్ టెస్టు బ్లాస్టోమ ముందస్తు గుర్తింపు పై హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇచ్చారు అలాగే ప్రొద్దుటూరు ఎస్ ఎన్ సి యు నుండి ఎల్ వి పి ఈ ఐ కి రెఫెరల్ విధానం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గీత హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆర్ఓపి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ టెస్టులను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్ బ్లెస్ ప్రాజెక్టు ద్వారా నవజాత శిశువులకు కంటి చికిత్సలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని కడప ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ వైద్యులు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి పుల్ల డాక్టర్ సాయి అభినందన్ డాక్టర్ శశి బిందు మరియు ప్రొద్దుటూరు డివిజన్ వైద్యులు పాల్గొన్నారు.

### డి అగ్రహారంలో

## ఘనంగా దేవర మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం మే 24 ప్రభాతవార్త**
బ్రహ్మంగారిమఠం మండలంలో డి. అగ్రహారం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాలమ్మ పెద్దమ్మతల్లి దీవెనలతో నిర్వహించిన దేవర కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. గత 41 రోజుల క్రితం గ్రామంలోని నూతన సీతారామ లక్ష్మణ హనుమంతుని విగ్ర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం 41 రోజు ఆదివారం ఆ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ మండల నాయకులు ముదుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి , పూజ శివయ్య యాదవ్ , టీడీపీ మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహులు గౌడ్,మల్లె బాలకృష్ణ, పురుషోత్తం రెడ్డి, పుటాల శివ యాదవ్,తెలుగుదేశం పార్టీ జిల్లా, నియోజకవర్గ , మండల నాయకులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.